ఆదివారం 27 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/






విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com







పాపం...అందరి ముందు అవమానం ..8వ తరగతి స్టూడెంట్?ను కఠిన నిర్ణయం..?

2లో





ఓ తండ్రి మరణ శాసనం.. డ్రగ్స్‌కు బానిసైన కొడుకు..కిరాయి గూండాలతో చంపించేసిండు..

3లో



ఆ నాలుగు పదాలే సామాన్యుల వ్యథలకు నిలువుటద్దం : రాహుల్‌గాంధీ..

3లో



అంతరిక్ష రంగంలో ఇకపై తగ్గేదేలే.. స్పేస్ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్లు కేటాయించిన మోదీ ప్రభుత్వం

3లో

# మూసీపై తగ్గేదేలే

## త్వరలోనే ఆల్ పార్టీ మీటింగ్...!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: మూసీపై తెలంగాణ మంత్రుల స్టడీ టూర్ ముగిసింది. దక్షిణ కొరియాలో నాలుగు రోజుల పాటు పర్యటించిన మినిస్టర్స్ టీమ్.. పలు అంశాలను క్షేత్రస్థాయిలో క్షుణంగా అధ్యయనం చేసింది. అటు ప్రతిపక్షాలు మాత్రం..ప్రత్యామ్నాయం తర్వాతే ప్రక్షాళన అని చెబుతున్నాయి. మూసీపైకి ఒక్క బుల్డోజర్ వచ్చినా ఊరుకునేదిలేదని హెచ్చరిస్తున్నాయి. మరినెక్స్ట్ ఏంటి..? మూసీపై రేవంత్ సర్కారు ఏ విధంగా ముందుకు వెళ్లనుంది..?**





తెలంగాణ ప్రభుత్వం మూసీ పునరుజ్జీవాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ వ్యవహారంలో ప్రతిపక్షాల నుండి ఎన్ని విమర్శలు ఎదురైనా తగ్గేదే లేదంటూ.. ముందుకు వెళ్తోంది. ఈ నేపథ్యంలో నదుల పునరుజ్జీవంపై అధ్యయానికి దక్షిణ కొరియా వెళ్లింది..మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల బృందం. నాలుగు రోజుల పాటు దక్షిణ కొరియాలో పర్యటించిన బృందం..దేశరాజధాని సియోల్‌లో నదుల ప్రక్షాళనను పరిశీలించింది. అలాగే దక్షిణ కొరియాలో మురుగునీటి శుద్ధికరణపై అధ్యయనం చేసింది.

**పరిశీలించిన మంత్రుల బృందం**

ఒకప్పుడు కాలుష్యానికి గురై మురికి కూపంగా మారిన హన్ రివర్‌ని..అత్యద్భుతంగా పునరుద్దరించింది దక్షిణ కొరియా ప్రభుత్వం. మొత్తం 494 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ నది%% ఆ దేశ రాజధాని సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన అనంతరం శుభ్రంగా మారి ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా అవతరించింది. దీంతో హన్ రివర్‌ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు పరిశీలించారు. దక్షిణ కొరియా ప్రభుత్వం ఆ నదిని పునరుజ్జీవం చేసిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఎంఏపీఓల రిసోర్స్ ప్లాంట్, చియాన్స్ జి చియాన్ రివర్, ఇన్సియాన్ ట్రీట్ మెంట్ ప్లాంట్, స్మార్ట్ సిటీ, స్పోర్ట్స్ సిటీలను కూడా సందర్శించారు.

**మూసీ నివాసితులకు నష్టం వాటిల్లకుండా పునరుజ్జీవం**

మూసీ నివాసితులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పునరుజ్జీవం చేస్తామంటోంది ప్రభుత్వం. ఇందులో భాగంగా బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటు రూ.2 లక్షల ఆర్థికసాయం కూడా అందిస్తున్నామని చెబుతోంది. అటు ప్రతిపక్షాలు మాత్రం.. మూసీపై పోరాటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని చెబుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీలతో పాటు ఎంఐఎం కూడా నిర్వాసితుల ఎజెండాతో ముందుకు వెళ్తున్నాయి. దీంతో ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇచ్చే పనిలో పడింది ప్రభుత్వం. అందులో భాగంగా మూసీపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు మంత్రి పొన్నం ప్రభాకర్.. మూసీ పునరుజ్జీవాన్ని ప్రతిపక్షాలు గుడ్డిగా వ్యతిరేకించకుండా..సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. మరి అఖిలపక్షంపై ప్రతిపక్షాల వ్యూహం ఏ విధంగా ఉంటుందో చూడాలి.



## కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు..వాళ్లకి గుడ్‌న్యూస్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26:సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సచివాలయంలో కేబినెట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. ఆ తర్వాత మంత్రులు పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సన్న బియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపారు. ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి, గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపునకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపునకు ఆమోదించారు.


**తక్కువ ధరకే భూములు**

రేరాలో 54 ఉద్యోగాలు భర్తీ చేసేందుకు టీజీపీఎస్సీకి ఆదేశాలు జారీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ములుగులో సమ్మక్క-సారలమ్మ వర్సిటీకి తక్కువ ధరకే భూములు కేటాయించేందుకు ఆమోదముద్ర వేశారు. మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేట్ చేయాలని నిర్ణయించారు. అలాగే ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కూడా మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.


**రుణమాఫీ, రైతుభరోసాపై చర్చ**

ఇదిలాఉండగా.. ఈ కేబినెట్ మీటింగ్‌లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో, ఇచ్చిన హామీలపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఎన్ని అమలయ్యాయి.. ఇంకా ఎలాంటి హామీలు నెరవార్చాలి అనేదానిపై చర్చ జరిగింది. అలాగే పలు హామీలు నెరవేర్చేందుకు ఏర్పాటుచేసిన కేబినెట్ సబ్ కమిటీలు సమర్పించిన నివేదికలపై కూడా మంత్రివర్గం చర్చించింది. మరోవైపు రుణమాఫీ, రైతుభరోసా అమలుపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే సాంకేతిక కారణాలతో ఆగిపోయిన రైతులకు కూడా రుణమాఫీ చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.

## పీసీ ఘోష్ కమిషన్ విచారణలో హరీశ్ రావు పేరు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: కాళేశ్వరం అంశంలో ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతున్నది. శనివారం జరిగిన విచారణకు సీఈ సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల టెండర్లపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరిపింది. తనిఖీలు లేకుండానే మేడిగడ్డ బ్యారేజీకి సబ్ స్టాన్షియల్ పత్రం ఇచ్చినట్లు సుధాకర్ రెడ్డి అంగీకరించారు. డీపీఆర్ ప్రకారం కాఫర్ డ్యామ్ కు డబ్బులు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. మేడిగడ్డ డిజైన్ ఖరారు సమయంలో ఎల్ అండ్ టీని సంప్రదించినట్లు చెప్పారు. ఈ విచారణ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు పేరు మూడు సార్లు ప్రస్తావనకు వచ్చింది. అప్పటి ఇరిగేషన్ మంత్రి ఎవరని కమిషన్ ప్రశ్నించగా హరీశ్ రావు అని సుధాకర్ సమాధానం ఇచ్చారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా ఉన్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు టెండర్ల ప్రాసెస్ జరిగిందా అని ప్రశ్నించగా టెండరింగ్ ప్రాసెస్ జరగలేదని ఈసీ సుధాకర్ రెడ్డి బదులిచ్చారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో ఫీల్డ్ లో జరిగిన టెస్టుల రికార్డులను వ్యాప్కోస్ సంస్థకు ఇవ్వమన ఆదేశించారని చెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఫైనల్ బిల్లులు ఎందుకు ఆలస్యమయ్యాయని కమిషన్ ప్రశ్నించింది. అన్నారం, సుందిళ్ల ఫైనల్ బిల్లులను నిర్మాణ సంస్థలు ఇచ్చాయని మేడిగడ్డ బ్యారేజీ ఫైనల్ బిల్లులు ఇంకా సబ్మిట్ చేయలేదని చెప్పారు. కాళేశ్వరం కార్పొరేషన్ కు ఎలాంటి ఆదాయం లేదని చెప్పిన సుధాకర్ రెడ్డి.. వరద వేగాన్ని అంచనా వేయకపోవడం వల్లే బ్లాకులు దెబ్బతిన్నాయన్నారు.




## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పరారీలో ఉన్న ఎస్ఐబీ మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు పాస్ పోర్టులను అధికారులు రద్దు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితులుగా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు ఉన్న సంగతి తెలిసిందే. అమెరికాలో తలదాచుకున్నారంటూ వీరిద్దరి పాస్ పోర్టులు రద్దు చేయాలని పాస్ పోర్ట్ ఆఫీస్ కు పోలీసులు లేఖ రాశారు. పోలీసుల నివేదిక ఆధారంగా ప్రభాకర్ రావు, శ్రవణ రావు పాస్ పోర్టు అధికారులు రద్దు చేశారు. కాగా ఇప్పటికే వీరిద్దరిపై లుక్ అవుట్ నోటీసులు ఉన్న సంగతి తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల, మంత్రుల, మాజీ మంత్రులతో కీలక అధికారుల ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్న క్రమంలో దీనిపై కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దీనిపై విచారణ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడైన ప్రభాకర్ రావు హైదరాబాద్ కు వచ్చారని.. ఆయన కోర్టులో లొంగిపోబోతున్నారనే ప్రచారం జోరుగా సాగింది. ఆయన చెప్పే వివరాల ఆధారంగా అరెస్టులు ఉంటాయన్న టాక్ నడిచింది. అయితే.. ప్రభాకర్ రావు అసలు హైదరాబాద్ కే రాలేదని హైదరాబాద్ పోలీసులు ప్రకటించారు. దీంతో ఈ చర్చకు బ్రేక్ పడింది. దీంతో మరెవరి అరెస్టు ఉండబోతుందనే అంశంపై చర్చ సాగుతోంది. ఫోన్ ట్యాపింగ్ పై సైతం విచారణ కీలక దశకు చేరుకుంది. మరో వైపు గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా రేసులో సైతం అక్రమాలు జరిగాయని రేవంత్ సర్కార్ చెబుతోంది. ఈ అంశంపై సైతం ఏసీబీ సైతం రంగంలోకి దిగనుంది. ఇవన్నీ గత కేసీఆర్ ప్రభుత్వ హాయంలో జరిగినవే కావడం గమనార్హం. తాను జైలుకు వెళ్లానికి సిద్ధమని నిన్న అదిలాబాద్ మీటింగ్ లో కేటీఆర్ వ్యాఖ్యానించడం సైతం చర్చనీయాశమైంది. పొంగులేటి కామెంట్ల నేపథ్యంలోనే ఆయన ఇలా అన్నారా? అన్న చర్చ జోరుగా సాగుతోంది.

### మేఘా సంస్థకు మరో అరుదైన అవకాశం.. స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ బాధ్యతలు అప్పగింత

2లో



## తెలంగాణను ఆగం చేసిండు: సీఎం రేవంత్ పై కేటీఆర్ ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: అడ్డగోలు హామీలిచ్చి, అరచేతిలో వైకుంఠం చూపెట్టి మంచిగున్న తెలంగాణ ను సీఎం రేవంత్ రెడ్డి ఆగం చేసిండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొడంగల్ మండల కాంగ్రెస్ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డి, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ నర్మద సహా పలువురు బీఆర్ఎస్ లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోరాటం ఒక ఎత్తైతే.. కొడంగల్ లో మరొక ఎత్తు అన్నారు. రేవంత్ లాంటి దుర్మార్గుడితో తలపడుతూ ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటున్న పట్నం నరేందర్ రెడ్డి సహా మిగతా వారిని నేను అభినందిస్తున్నానన్నారు. పోలీసులతో రేవంత్ రెడ్డి అనేక బెదిరింపులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నా ధైర్యంగా పోరాడుతున్న కొడంగల్ వాసుల పోరాటం స్ఫూర్తి దాయకమన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై కీలక అప్డేట్


### వచ్చే వారం అందుబాటులోకి ప్రత్యేక యాప్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్ధిదారుల సెలక్షన్ విధానం పారదర్శకంగా ఉంటుందని, రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను సూచించారు.మంత్రి సూచనల ప్రకారం యాప్‌లో కొన్ని మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తామని, ఇందుకు కావలసిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యేవరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వాడుకోవాలని సూచించారు. ఇళ్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమంలో అప్లికేషన్లను స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ నెలఖారు అయ్యేసరికి ఎలానైనా అర్హులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపుపై మంత్రి పొంగులేటి ఇటీవల ఓ కీలక ప్రకటన చేశారు. ఈనెల ఆఖరు నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి తొలివిడతగా 3500 నుంచి 4000 ఇళ్లను మంజూరు చేయబోతున్నామని ప్రకటించారు.

### ఆ భవనాలు కూల్చం

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక కామెంట్స్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: కొంతకాలంగా హైదరాబాద్ లో హైడ్రా పేరు ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. అనుమతులు లేని భవనాలను కూల్చివేయాలని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న నిర్ణయం తీసుకున్నారు. ఈ బాధ్యతలను హైడ్రాకు అప్పగించారు. దీంతో అక్రమ కట్టడాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉక్కుపాదం మోపారు. చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, కాలువ వెంట అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చి వేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా చర్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇదిలా ఉండగా మూసీ నది వెంట ఉన్న కట్టడాలను కూడా కూల్చివేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో చర్యలు కొనసాగుతున్నాయి. పేదలకు అన్యాయం జరుగకుండా ఎవరైనా ఇళ్లు కోల్పోతారో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తున్నారు. అయితే హైడ్రా చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వినిపిస్తున్నారు. మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా చర్యలను తప్పుబడుతున్నారు. ఈ నేపథ్యంలో తాము తీసుకుంటున్న చర్యలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకున్న భవనాలపై ఎలాంటి చర్యలు తీసుకోమని రంగనాథ్ స్పష్టం చేశారు. అటువంటి భవనాలను హైడ్రా కూల్చదని వెల్లడించారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## మూసీ నిర్వాసితుల పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తాం: భట్టి విక్రమార్క



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: హైటెక్స్‌లో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో.. జరుగుతున్న అభివృద్ధిపై కొన్ని నెలలుగా కావాలనే కొందరు విష ప్రచారం చేస్తున్నారని, హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాము.. ఇది క్యాపిటల్ ఎక్స్పెండిచర్ మాత్రమే అని ఆయన అన్నారు. మంచినీటి ఎద్దడి లేకుండా గోదావరి, కృష్ణ ,మంజీరా నదుల నుంచి తాగునీరు అందిస్తున్నామని, కాలుష్య డ్రైనేజీలు మరమ్మతులు చేసేందుకు 39 ఎస్టీపీలు మంజూరు చేశామని ఆయన అన్నారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ఆలోచనలతో సీఎం, రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఉందన్నారు భట్టి విక్రమార్క. మూసీ నిర్వాసితులకు అక్కడే అద్భుతమైన టవర్స్ నిర్మిస్తాం.. వారు సకల సౌకర్యాలతో ఉండేలా ఏర్పాట్లు చేస్తామని, మూసీ నిర్వాసితుల పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని ఆయన తెలిపారు. నిర్వాసితులైన డ్వాక్రా మహిళలకు 1000 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తాం.. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధిని కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.



### మేఘా సంస్థకు మరో అరుదైన అవకాశం..

## స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ బాధ్యతలు అప్పగింత



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి 200 కోట్ల సాయం ప్రకటించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది. తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువచ్చేలా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్ శివారులో ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మించాలని సంకల్పించారు. ఇటీవల రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అలాగే యూనివర్శిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రప్రభుత్వానికి అండగా ఉండేందుకు మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా యూనివర్సిటీ భవన నిర్మాణ బాధ్యతలను మేఘా ఇంజనీరింగ్ సంస్థ స్వీకరిస్తున్నట్లు ప్రకటించింది.

## హైదరాబాద్ టు వైజాగ్.. ఇక 4 గంటల్లోనే వెళ్లొచ్చు!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే ఎంత సమయం పడుతుంది? సాధారణ రైళ్లలో వెళ్తే 12 గంటలు.. అదే వందేభారత్ రైలులో అయితే 8.30 గంటల్లోనే వెళ్లొచ్చు. కానీ అదే నాలుగు గంటల్లోనే హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్లగలిగితే ఎలా ఉంటుంది.. అతి త్వరలోనే ఆ కోరిక తీరబోతుంది. హైదరాబాద్ నుంచి వైజాగ్ మధ్య రైలు ప్రయాణ సమయాన్ని తగ్గించే ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళిక కీలక దశకు చేరుకుంది. ఈ మేరకు శంషాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య సెమీ హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్ ఖరారైంది. సికింద్రాబాద్ నుంచి వైజాగ్‌కు ప్రస్తుతం రెండు మార్గాల్లో రైళ్లు వెళ్తున్నాయి. మొదటిది వరంగల్-ఖమ్మం-విజయవాడ మార్గం. రెండోది నల్గొండ-గుంటూరు-విజయవాడ. ఈ రెండు మార్గాల్లో గంటకు 110 నుంచి 130 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణిస్తున్నాయి. కానీ గంటకు 220కి.మీ. వేగంతో రైల్లు ప్రయాణించేలా ఇప్పుడు కొత్త మార్గాలను రైల్వే శాఖ ప్రతిపాదించింది. ఇందులో ఒకటి హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిని అనుకుని ఉన్నట్లుగానే ఉంటుంది. దీన్ని సూర్యాపేట, విజయవాడ మీదుగా మొదటి మార్గాన్ని ప్రతిపాదించింది. ఇందులో భాగంగా వైజాగ్ నుంచి విజయవాడ, సూర్యాపేట మీదుగా కర్నూలుకు మరో కారిడార్‌ను నిర్మించనున్నారు. ఇది వైజాగ్ నుంచి మొదలై సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్‌కర్నూలు మీదుగా కర్నూలు చేరుతుంది. వీటి ప్రిలిమినరీ ఇంజనీరింగ్, ట్రాఫిక్ (పెట్) సర్వే తుది దశకు చేరింది. ఈ సర్వే నివేదికను నవంబరులో రైల్వే బోర్డుకు సమర్పించనున్నట్లు తెలుస్తోంది.


## మీడియా ముందు వైఎస్ షర్మిల కన్నీరు.. నేను చెబుతున్నది నిజమని బిడ్డలపై ప్రమాణం చేస్తా



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 26: వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో జరుగుతున్న ఆస్తుల తగాదాపై వైఎస్ షర్మిల మరోసారి మీడియాకు వివరించారు. ఆస్తుల పంపకం విషయంలో నేను చెబుతున్నది నిజమని బిడ్డలపై ప్రమాణం చేస్తానని నిన్నచెప్పిన విషయాలన్నీ నిజమని వైవీ సుబ్బారెడ్డి ప్రమాణం చేయగలరా అంటూ ప్రశ్నించారు. ఒక దశలో ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. పేర్లు పెట్టుకున్నంత మాత్రాన ఆస్తులు ఇవ్వాలని ఉందా. ఆస్తులు నావైతే నేను కూడా జైలుకు వెళ్లాలి కదా అంటూ సుబ్బారెడ్డి లేవనెత్తిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆస్తులు భారతి కి చెందినవైతే ఆమె కూడా జైలుకు వెళ్లాలి కదా అంటూ ఎదురు ప్రశ్నించారు. విజయమ్మను కోర్టుకు లాగారంటే దానికి కారణం ఎవరు. సొంత కుమారుడే తల్లిని కోర్టుకు లాగడం దారుణం కాదా అని నిలదీశారు. జగన్ కోసం రెండు ఎన్నికల్లో పాదయాత్ర చేశానని, నా మేలు కోసం ఆయన ఏమైనా చేశారా ? ఐదేళ్లపాటు ఎంవోయూ పత్రాలు నా వద్దే ఉన్నాయని వెల్లడించారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఆ ఎంవోయూ నేను వాడుకోలేదని , వైఎస్ కుటుంబం గురించి చెడ్డగా చెప్పుకుంటారనే ఎంవోయూపై మాట్లాడలేదని అన్నారు. సుబ్బారెడ్డి ఆలోచించి మాట్లాడాల్సిందని పేర్కొన్నారు. ఈ గొడవలు ప్రతి ఇంట్లో ఉంటాయని అంటున్నారు. కన్నతల్లిని కోర్టుకు లాగడం ఘర్ ఘర్‌కీ కహానీ ఎలా అవుతుందని అన్నారు. జగన్ లాంటి వ్యక్తి నాయకుడో, శాడిస్టో వైసీపీ శ్రేణులు ఆలోచించాలని షర్మిల కోరారు.

## మొన్న పెళ్లి మండపం నుంచి పరార్..

### నిన్న లవర్‌తో కలిసి పీఎస్‌కు ..



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 26: ఏపీ కర్నూలు జిల్లా పత్తికొండలో శుక్రవారం తెల్లవారుజామున అదృశ్యమైన పెళ్లికూతురు శనివారం తన ప్రియుడితో కలిసి పోలీస్ స్టేషన్ లో ప్రత్యక్షమైంది.. పత్తికొండలోని గోపాల్ ప్లాజాలో కొన్ని గంటల్లో పెళ్లి జరగాల్సి ఉండగా.. కన్పించకుండా పోయింది పెళ్లి కూతురు వైష్ణవి.. ఆమె ఓ యువకుడితో వెళ్లిపోతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి.. అయితే, ప్రియుడు విశ్వాస్ ని పెళ్లి చేసుకున్న వైష్ణవి.. శనివారం పత్తికొండ పీఎస్ లో ప్రత్యక్షమైంది.. తాను పెళ్లి చేసుకున్న విశ్వాస్‌ని వెంటపెట్టుకుని పోలీస్ స్టేషన్‌కు వచ్చింది.. ఇక, వైష్ణవి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో ఆమెను ప్రశ్నిస్తున్నారు పోలీసులు. కాగా, అనంతపురానికి చెందిన నరేంద్ర కుమార్ కుమార్తె వైష్ణవికి, కృష్ణగిరి మండలం లక్కసాగరం గ్రామానికి చెందిన బజారి కుమారుడుకి పెద్దలు పెళ్లి నిశ్చయించారు. తెల్లవారితే పెళ్లి , రాత్రి సంప్రదాయాల ప్రకారం చిన్నతంబులం,పెద్ద తాంబూలం కూడా చేశారు. అయితే అమ్మాయికి ఇష్టం లేకపోవడంతో.. శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో.. పత్తికొండలోని గోపాల్ ప్లాజా కళ్యాణ మండపం నుండి గుట్టుచప్పుడు కాకుండా వెళ్లిపోయింది. దీంతో.. మరికొన్ని గంటలలో జరగాల్సిన పెళ్లి నిలిచిపోయింది. పెళ్లి నిలిచిపోవడంతో పత్తికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు వధువు తండ్రి.. అయితే, తెల్లవారుజామున 4 గంటలకు కళ్యాణ మండపం నుండి ఒక అబ్బాయితో బైక్ పై వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయిన విషయం తెలిసిందే...


## పాపం...అందరి ముందు అవమానం ..8వ తరగతి స్టూడెంట్ కఠిన నిర్ణయం..?



ఇయ్యాల్టి న్యూస్, సిద్దిపేట, అక్టోబర్ 26: ఈ రోజుల్లో పిల్లలు చిన్న చిన్న విషయాలను భూతద్దంలో పెట్టి చూసి భయపడి ప్రాణాలు తీసుకుంటున్నారు. వారి బాధను ఇతరులకు పంచుకోవడానికి కూడా ఇష్ట పడటం లేదు. అందరిలో ఉన్నప్పుడు వారిని వేలెత్తి చూపిస్తే అంతే తీవ్ర కుంగుబాటుకు లోనై ఆత్మహత్యలు చేసుకుని కని పెంచిన తల్లిదండ్రులకు కన్నీళ్లే మిగులుస్తున్నారు. ఒంటరిగా ఉంటూ ప్రతి విషయాన్ని చాలా లోతుగా ఆలోచిస్తున్నారు. దాని వల్ల టెన్షన్ పెరిగి ఏది చేయాలనిపిస్తే అది ప్రాణాలను సైతం లెక్క చేయకుండా చేస్తున్నారు. ఇంకొందరు అందరి ముందు అవమానం జరిగిందని భావించి చనిపోతున్నారు. అలాంటి ఘటనే సిద్ధిపేట జిల్లాలో జరిగింది. పరిక్షలో చూసి రాశాడని ప్రిన్సిపల్ కొట్టడంతో పాటు తన తండ్రికి చెప్పగా అతను వచ్చి తోటి విద్యార్థుల ముందు ఆ విద్యార్థిపై చేయి చేసుకున్నాడు. అది భరించలేని ఆ విద్యార్థి తీవ్ర మనస్తాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల మండలంలోని శభాష్ గూడెం గ్రామానికి చెందిన 13 ఏళ్ల విద్యార్థి స్థానికంగా అందుబాటులో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు.శుక్రవారం పాఠశాలలో జరిగిన ఓ పరీక్షలో కాపీ కొడుతున్న విద్యార్థిని గమనించిన ప్రిన్సిపల్ అతన్ని కొట్టి తన తండ్రికి ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ విద్యార్థి తండ్రి పాఠశాలకు వచ్చి కోపంతో అతన్ని తోటి విద్యార్థుల ఎదుట రెండు దెబ్బలు కొట్టాడు. ముందుగా ప్రిన్సిపల్ కొట్టి తన తండ్రి ఫిర్యాదు చేయగా ఆయన కూడా చేయి చేసుకోవడాన్ని జీర్ణించుకోలేని ఆ విద్యార్థి శనివారం ఉదయం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావి వద్ద ఉన్న ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కొమురవెల్లి పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్ధిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తెలుగుదేశం ఓ రాజకీయ వర్సిటీ..

### నేటితరం నేతల మూలాలు టీడీపీలోనే..ఏపీ సీఎం చంద్రబాబు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 26: తెలుగుదేశం పార్టీ ఓ రాజకీయ విశ్వవిద్యాలయం.. నేటితరం చాలా మంది తెలుగు రాజకీయ నాయకుల మూలాలు కూడా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నాయి అన్నారు టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ పనిపోయిందన్న వాళ్ల పనైపోయింది.. కానీ, పార్టీ శాశ్వతంగా ఉంటుందన్నారు.. తెలుగుదేశం పార్టీ వారసులుగా భవిష్యత్తు తరాలకు ఆ ఫలాలు అందించే బాధ్యత మనది.. తెలుగుదేశం ముందు తెలుగుదేశం తర్వాత అన్నట్లుగా తెలుగుజాతికి గుర్తింపు వచ్చిందన్నారు.. కార్యకర్తలకు ఎప్పుడూ పెద్దపీట వేస్తూ వారి మనోభావాలు గౌరవించే పార్టీ తెలుగుదేశం.. యువతను ప్రోత్సహిస్తూ, పదవులు, అధికారాలు సామాన్యులకు, చదువుకున్న వారికి, అన్నివర్గాలకు అందించిన పార్టీ ఇది.. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు దేశంలోనే తొలిసారి ప్రమాద భీమా ప్రవేశపెట్టిన పార్టీ తెలుగుదేశం.. ఈ వినూత్న ఆలోచనకు లోకేష్ శ్రీకారం చుట్టి ఎంతో పటిష్టం చేస్తూ వచ్చారని తెలిపారు.

## దుండిగల్‌లో అసైన్డ్ భూముల ఆందోళన.. అధికారులపై ఎంపీ ఈటల ఫైర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453, 454 లలో ఉన్న లవాణి పట్టా 450 ఎకరాల భూమిలో కొంత స్థలంలో డబుల్ బెడ్ రూమ్స్ నిర్మించారు. మిగతా 410 ఎకరాల్లో ఉన్న రైతులకు ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సర్వే నంబర్లలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 600 మందికి 60 గజాల ఇందిరమ్మ పట్టాలు కూడా ఇచ్చింది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఈ భూమికి పట్టాలు ఇప్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ కూడా ఇచ్చారనీ.. ఇప్పుడు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారనీ.. తెలియడంతో అక్కడికి వెళ్ళిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రైతులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఈ భూముల్లో 40 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్నారు.. ఈ భూముల్ని ఇష్టం వచ్చినట్టు తీసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు.. ఏమనుకుంటున్నారు?.. కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలానే చేసి నాశనం అయింది.. అసైన్డ్ భూములను ఇష్టం వచ్చినట్లు లాక్కొనే అధికారం ఎవరికి లేదు.. రింగ్ రోడ్డు అప్పుడు కూడా ఇలానే అసైన్మెంట్ భూములకు రూపాయి ఇవ్వకుండా గుంజుకుంటుంటే రాజశేఖర్ రెడ్డితో కొట్లాడాం.. పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు కూడా నష్టపరిహారం ఇచ్చే వరకు వదిలి పెట్టలేదని చెప్పారు. ప్రభుత్వానికి అవసరమైతే అది కూడా ప్రజల కోసం అయితే నష్ట పరిహారం ఇచ్చి తీసుకోవాలి.. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదు.. గద్దల్లాగా వచ్చి ప్రజల్ని అదరగొట్టి బెదరగొట్టి పోలీసుల సహాయంతో పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే మంచిగా ఉండదు.. నేను ఇక్కడ ఎంపీగా ఉన్నా.. అసైన్డ్ భూములు ఒక్క సంవత్సరం కోసం ఇవ్వరు.. తాత జాగీర్ లాగా ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు అని ఈటల రాజేందర్ మండిపడ్డారు.

## బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళనపై పోలీసు శాఖ సీరియస్.. శాఖాపరమైన చర్యలకు ఆదేశం!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 26: రాష్ట్రవ్యాప్తంగా ఒకే పోలీసు విధానం అమలు చేయాలంటూ బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆందోళన చేయడం సంచలనంగా మారింది. దీనిపై తెలంగాణ పోలీస్ డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా ఉంది. సెలవులపై పాత పద్ధతిని అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనకు దిగడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో పోలీసు బెటాలియన్స్‌లో ఆందోళన చేసిన వారిపై చర్యలకు రంగం సిద్ధం చేసింది. వారిపై శాఖపరమైన చర్యలకు సిద్ధమైంది.పోలీసు శాఖలో క్రమశిక్షణ ఉల్లంఘనను సహించమని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తుల హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఏదేమైనా క్రమశిక్షణ గల ఫోర్స్‌లో ఉండి ఆందోళనలు చేయడం సరికాదని అన్నారు. ఎంతోకాలం నుంచి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ సజావుగా సాగుతోంది. మన దగ్గర ఉన్న రిక్రూట్మెంట్ వ్యవస్థనే అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. పోలీసులు ఆందోళన చేయడం క్రమశిక్షణ ఉల్లంఘనే అని స్పష్టం చేశారు.చట్ట ప్రకారం పోలీసులు విధులను బహిష్కరించడం, రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయడం తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘన చర్యగా భావిస్తున్నామని.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించకూడదని పోలీసు శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఆందోళనలు చేసిన కానిస్టేబుళ్లపై ఈ రెండు చట్టాల ప్రకారం చర్యలకు ఆదేశాలిచ్చారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 27 అక్టోబరు 2024



# ఆ నాలుగు పదాలే సామాన్యుల వ్యథలకు నిలువుటద్దం : రాహుల్‌గాంధీ


ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 26: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఇటీవల ఢిల్లీలో ఓ బార్బర్ షాప్ కు వెళ్లారు. అక్కడ షేవింగ్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా తనకు షేవింగ్ చేసిన అజిత్ అనే బార్బర్‌తో రాహుల్‌గాంధీ ముచ్చటించారు. బార్బర్ తన సాధకబాధకాలను రాహుల్‌గాంధీతో పంచుకున్నాడు. రోజంతా కష్టపడి పనిచేసినా 'ఏమి మిగలడం లేదు (కుచ్ నహీ బచ్‌తా హై)' సార్ అని చెప్పాడు. బార్బర్‌తో సంభాషణలకు సంబంధించిన వీడియోను ఇవాళ రాహుల్‌గాంధీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. బార్బర్ అజిత్ చెప్పిన 'కుచ్ నహీ బచ్‌తా హై' అనే నాలుగు పదాల మాట దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలకు నిలువుటద్దమని తన సోషల్ మీడియాలో పోస్టులో రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న ధరలతో మంగలివాడి నుంచి చెప్పులు కుట్టేవాడి వరకు, కుమ్మరి వాడి నుంచి వడ్రంగి వరకు అందరి సంపాదన పడిపోతున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పెరుగుతున్న ధరలతో సామాన్యులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు.



### అంతరిక్ష రంగంలో ఇకపై తగ్గేదేలే..

## స్పేస్ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్లు కేటాయించిన మోదీ ప్రభుత్వం


ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 26: అంతరిక్ష రంగంలో భారత విజయ పతాకను ఎగురవేస్తోంది.. ఇప్పటిదాకా భారత్ చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు దాదాపు అన్నీ సక్సెస్ అయ్యాయి. అక్కడ.. ఇక్కడ అని.. ఎక్కడైనా భారత జెండా రెపరెపలాడాల్సిందే.. అనేలా ఇండియా మార్క్ చూపిస్తూ అగ్రదేశాల సరసన నిలుస్తోంది.. అంతరిక్ష రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న భారత్ మరెన్నో ప్రయోగాలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దేశంలో స్పేస్ స్టార్టప్‌లకు మద్దతుగా భారత ప్రభుత్వం 119 మిలియన్ (రూ. 1,000 కోట్లు) డాలర్ల వెంచర్ క్యాపిటల్ నిధిని ఆమోదించింది. జూలైలో తొలుత వీసీ (మూలధనం) ఫండ్ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం గురువారం (అక్టోబర్ 24)



ఆమోదం తెలిపింది. విసి ఫండ్‌ను స్పేస్ రెగ్యులేటర్ %-% ప్రమోటర్ ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్) నిర్వహిస్తుందని మోదీ క్యాబినెట్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ప్రపంచంలోని మొదటి ఐదు అంతరిక్షయాన దేశాలలో భారతదేశం ఒకటి.. కానీ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో కేవలం 2 శాతం వాటాను కలిగి ఉంది. నరేంద్రమోదీ ప్రభుత్వం దానిని మార్చేందుకు సిద్ధమవుతోంది.. దానికి ఉదహారణ అంతరిక్షరంగానికి భారీగా నిధులు కేటాయించడం.. 2019-20 నుంచి ప్రభుత్వం మరిన్ని ప్రైవేట్ కార్యకలాపాల కోసం తలుపులు తెరవడం, పెట్టుబడుల నిబంధనలను సరళీకరించడం.. అంతరిక్ష విధానం-నియమాలు మార్గదర్శకాలతో ముందుకు రావడంతో భారత అంతరిక్ష పరిశ్రమ వృద్ధి వేగం పుంజుకుంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ %శ% (ట్విట్టర్) లో ఒక కీలక పోస్ట్ చేశారు. ఈ ఫండ్ "యువతపై అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది" అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొనారు. "ఇది అనేక వినూత్న ఆలోచనలకు అవకాశాలను ఇస్తుంది %-% మన అంతరిక్ష కార్యక్రమానికి ఊపందుకుంటుంది" అని మోడీ ఆశాభావం వ్యక్తంచేశారు.

## పెండ్లి చేసుకొమ్మన్నందుకు... 7 నెలల గర్భంతో ఉన్న ప్రియురాలిని చంపేసిన లవర్...

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 26: ఢిల్లీకి చెందిన గర్భిణీ యువతిని అత్యంత దారుణంగా హత్య చేశాడు ఆమె లవర్. హర్యానలోని రోహ్‌తక్‌లో ఆమె ప్రియుడు, మరో ఇద్దరు కలిసి హత్య చేసి పూడ్చిపెట్టారు. పెళ్లి చేసుకోవాలని పట్టుబట్టడంతోనే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. ఆమెను అబార్షన్ చేయించుకోవాలని ప్రియుడు ఒత్తిడి తెచ్చినప్పటికీ యువతి వినలేదు. దీంతోనే ఈ హత్యకు పాల్పడ్డాడు. పశ్చిమ డిల్లీలోని నాంగ్లోయ్‌కి చెందిన 19 ఏళ్ల సోనియా అనే యువతి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండేది. ఆమెకు 6 వేలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఆమె ప్రియుడు సంజు అకా సలీమ్‌తో కలిసి ఉన్న ఫోటోలను, వీడియోలను పోస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. హర్యానాలోని రోహ్‌తక్‌లో ఓ పొలంలో ఆమె



మృతదేహాన్ని తవ్వి పాతిపెట్టాడు. ఏడు నెలల గర్భిణి అయిన సోనియా, సలీమ్‌ని పెళ్లి చేసుకోవాలని కోరిందని పోలీసులు తెలిపారు. అయితే, అతను గర్భాన్ని తీయించుకోవాలని ఆమెపై ఒత్తిడి తెచ్చాడు. ఇందుకు సోనియా ఒప్పుకోలేదు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది. సోమవారం ఆమె తన ఇంటి నుంచి కొన్ని వస్తువులు తీసుకుని సలీమ్‌ని కలిసేందుకు వెళ్లింది. ఆ తర్వాత సలీమ్, సోనియాను హత్య చేశాడు. సోనియా కనిపించకుండా పోవడంతో అక్టోబర్ 23న ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేశారు. విచారణలో నేరం అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్యలో తన స్నేహితులు రితిక్, పంకజ్ పాల్గొన్నట్లు నిందితుడు సలీమ్ చెప్పాడు. కర్వా చౌత్ రోజే ఈ హత్య జరిగింది. సోనియాని నిందితులు నంగ్లోయ్ ప్రాంతంలో కలుసుకున్నారు. ఆ తర్వాత కారులో రోహ్‌తక్ వెళ్లారు. అక్కడ ఆమె గొంతు కోసి చంపేసి, ఆ రాత్రి తర్వాత ఢిల్లీకి తిరిగి వచ్చారు. రోహ్‌తక్ అడవుల్లో ఆమె మృతదేహాన్ని పాతిపెట్టారు. సలీమ్‌తో పాటు అతడికి సహకరించిన వారిలో ఒకరిని అరెస్ట్ చేశారు, మరొకరు పరారీలో ఉన్నారు.

## లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగి.. వీడియో తీయడంతో కాళ్లు పట్టుకుని క్షమాపణలు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 26: ప్రభుత్వాలు గవర్నమెంట్ ఉద్యోగులకు వేలాది రూపాయల జీతం చెల్లిస్తాయి. అయినా ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం తీసుకోవడం మాత్రం ఆగడం లేదు. తాజాగా ఇలాంటి ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఓ ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. లంచం తీసుకున్న ఉద్యోగి వీడియోను ఓ వ్యక్తి తీయడంతో ఆ ఉద్యోగి అతడి కాళ్లు పట్టుకున్నాడు. క్షమించమని ప్రాధేయపడ్డాడు. ఇప్పుడు ఈ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వ్యాపిస్తోంది. దీనిపై వందలాది మంది స్పందించారు. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాకు చెందిన మోడల్ తహసీల్ నుంచి నివేదించబడింది. ఈ వీడియో ప్రారంభానికి ముందు.. ఒక ఉద్యోగి 'కిసాన్ సమ్మాన్ నిధి'ని విడుదల చేయడానికి బదులుగా లంచం అడిగాడు. దీంతో ఆ వ్యక్తి వీడియోను రికార్డ్ చేయడం ప్రారంభించాడు. లంచం డబ్బులకు ఉద్యోగి టేబుల్‌పై పెట్టినట్లు వీడియోలో కనిపించింది. వీడియో తీస్తున్నట్లు గుర్తించిన ఉద్యోగి వెంటనే తన సీటులోంచి లేచి వీడియో తీస్తున్న వ్యక్తి కాళ్లు పట్టుకుని క్షమాపణ




చెప్పాడు. అయితే వీడియో తీసే వ్యక్తి మాత్రం లంచం తీసుకోవడం గురించి ఉద్యోగిని ప్రశ్నిస్తూనే ఉన్నాడు. ఆ ఉద్యోగి పేరు అడిగ్గా.. తాను ఎన్నికల విభాగంలో పనిచేసే అంకుర్ ప్రజాపతి అని చెప్పాడు. దాదాపు 2 నిమిషాల 20 సెకన్ల ఈ వైరల్ క్లిప్‌లో%ా% వ్యక్తి లంచం పేరుతో ఉద్యోగికి నోట్‌ను ఇచ్చాడు. అధికారి ముందు తేలిగ్గా రుజువు అయ్యేలా సంతకం చేశాడు. ఈ వీడియోపై చాలా మంది నెటిజన్లు స్పందిస్తున్నారు. లంచం, అవినీతి మన వ్యవస్థలో పరిపాటిగా మారిందని వినియోగదారులు కామెంట్ చేస్తున్నారు. ఇలాంటి ఉద్యోగులకు తగిన శిక్ష విధించాలని అప్పుడే మిగతా ఉద్యోగులు చక్కగా పనిచేస్తారని కోరుతున్నారు.

### ఓ తండ్రి మరణ శాసనం.. డ్రగ్స్‌కు బానిసైన కొడుకు..


# కిరాయి గూండాలతో చంపించేసిండు..

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 26: మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో 28 ఏళ్ల యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ హత్యకు సూత్రధారి అతడి తండ్రేనని తేల్చారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్వాలియర్‌లోని పురానీ కంట్రోన్మెంట్‌కు చెందిన ఇర్ఫాన్ ఖాన్‌పై హిస్టరీ షీట్ ఉంది. అతడిపై పలు నేరాలకు సంబంధించిన అభియోగాలు ఉన్నాయి. దీంతోపాటు జూదం, గంజాయి వంటి డ్రగ్స్‌కు బానిసయ్యాడు. దీంతో కుటుంబంలో తరచూ గొడవలు జరిగేవి. కుమారుడి ప్రవర్తన కుటుంబంలోని ఇతర సభ్యులపైనా తీవ్ర ప్రభావం చూపించింది. దీంతో అతడి పీడ వదిలించుకోవాలని తండ్రి హసన్ ఖాన్




నిర్ణయించాడు. కుమారుడిని చంపేందుకు అర్జున్ అలియాస్ షరాఫత్ ఖాన్, భీంసింగ్ పరిహార్ అనే ఇద్దరు కిరాయి వ్యక్తులను రూ. 50 వేలకు మాట్లాడుకున్నాడు. ప్లాన్‌లో భాగంగా ఈ నెల 21న కుమారుడిని నిర్జన ప్రదేశంలోకి తీసుకెళ్లాడు. అక్కడ అప్పటికే పొంచి వున్న కిరాయి గూండాలు ఇర్ఫాన్‌పై పలుమార్లు తుపాకితో కాల్పులు జరపడంతో అక్కడికక్కడే మరణించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి ఇర్ఫాన్ తండ్రి హసన్‌ను నిందితుడిగా తేల్చి అదుపులోకి తీసుకున్నారు. కుమారుడిని తానే హత్య చేయించినట్టు విచారణలో అతడు అంగీకరించారు. హసన్ ఇచ్చిన సమాచారం మేరకు అర్జున్, భీంసింగ్ కోసం గాలిస్తున్నారు.

## చదివింది ఏడు.. రాష్ట్రాన్ని షేక్ చేస్తున్న కేటు గాడు



ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, అక్టోబర్ 26: వాళ్లు మహా మాయగాళ్ళు.. చదివింది ఏడో తరగతి కానీ చేసిన పని రాష్ట్రాన్ని షేక్ చేసింది.. నకిలీ అటవీ హక్కు పత్రాలు ముద్రించి అటవీ భూములకు ఎసరు పెట్టారు.. అంతేకాదు వాటిని బ్యాంక్ లో తనఖాపెట్టి లక్షలాది రూపాయల రుణాలు పొందారు. వరంగల్ కేంద్రంగా సాగిన ఆ నకిలీ అటవీ హక్కు పత్రాల హైటెక్ రాకెట్ ఇప్పుడు రెవెన్యూ, అటవీశాఖను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దశాబ్దాల తరబడి రగులుతున్న పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపడం కోసం ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తుంటే.. ఈ కేటుగాళ్లు మరో కొత్త సమస్యగా మారారు. ఏకంగా నకిలీ అటవీ హక్కు పత్రాలు సృష్టించి బ్యాంకులకు కన్నమేశారు.. వందలాది ఎకరాల అటవీ భూములకు ఎసరు పెట్టారు. వరంగల్ జిల్లా నర్సంపేట కేంద్రంగా జరిగిన ఈ దందా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని షేక్ చేస్తోంది. ములుగు జిల్లాలో అటవీశాఖ అధికారులు ఈ హైటెక్ రాకెట్ ను గుట్టురట్టు చేశారు. నకిలీ అటవీ హక్కు పత్రాలు ముద్రించిన ఈ ముఠా కలెక్టర్ సంతకంతో సహా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సంతకాలు ఫోర్జరీ చేశారు. హక్కు పత్రాలపై ముద్రించే హాలోగ్రామ్ తో సహా, లబ్ధిదారుని డేటా క్యూ ఆర్ కోడ్ కూడా నకిలీవే క్రియేట్ చేసి నకిలీ హక్కుపత్రాలు తయారుచేశారు. ఈ నకిలీ హక్కు పత్రాలతో ఏకంగా బ్యాంకులను బురుడీ కొట్టించారు. ములుగు లో బ్యాంక్ ఇప్పటికే తొమ్మిది మంది బ్యాంక్ రుణాలు కూడా పొందారు. నకిలీ అటవీ హక్కు పత్రాల బాగోతం ములుగు ఫారెస్ట్ అధికారుల దృష్టికి రావడంతో తీగలాగితే డొంక కదిలింది. నర్సంపేట కేంద్రంగా ఈ నకిలీ హక్కుపత్రాల దందా జరిగినట్లు గుర్తించారు. ఒక్కో పాస్ బుక్ కు 25 వేల నుండి లక్ష రూపాయల వరకు తీసుకున్నారని అటవీశాఖ అధికారులు గుర్తించారు. బద్రునాయక్ అనే ప్రధాన పాత్రదారునితో పాటు ఐదుగురిని అరెస్ట్ చేశారు. అరెస్టుచేసిన అటవీశాఖ అధికారులు తెర వెనుక సూత్రధారులు పాత్రధారుల గుట్టు లాగుతున్నారు. మరో ఆరుగురు అసలు ముఠా ఉన్నట్లు గుర్తించారు. వారంతా ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఇప్పటికే భారీ ఎత్తున నకిలీ పాస్ బుక్స్ గుర్తించారు. వాటిలో కొన్ని స్వాధీనం చేసుకున్నారు. ములుగు, మహబూబాబాద్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈ నకిలీ పాస్ బుక్స్ చెలామణి చేసినట్లు గుర్తించారు. అసలు ఈ హైటెక్ రాకెట్ ఎలా వెలుగులోకి వచ్చింది..? బ్యాంకు లను ఎలా మోసం చేశారో మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు.

## ఆ ఊరంతా మూగ జీవాలను కత్తి పోట్లు.. ఎందా అని ఆరా తీస్తే..?..



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 26: కర్నూలు జిల్లాలో రాత్రైతే చాలు.. మూగ జీవాలు తల్లిడిల్లిపోతున్నాయి. ఇంటి ముందు కట్టేసిన పశువులు, తెల్లాసరికల్లా రక్తమడుగులో పడి ఉంటున్నాయి. కొత్త రకం సైకోలు రాత్రి సమయంలో రెచ్చిపోతున్నారు. మనుషులే కాదు పశువులపై సైతం దాడి చేస్తున్నారు. కనిపించిన ఆవులను, ఎద్దులను కత్తితో కోస్తూ పైశాచిక ఆనందం పొందాడో సైకో. దీంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గోనెగండ్ల మండలం కేంద్రంలో సైకోలు వీరంగం సృష్టిస్తున్నాడు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మూగజీవులైన ఆవులు, ఎద్దులు, గొర్రెలను, కత్తులతో తీవ్రంగా పొడిచి వెళ్లిపోయారు. ఇంటి ముందు ఉన్న పశువులు ఆ కత్తిపోట్లకు తీవ్ర రక్తస్రావమవుతున్నడంతో పెద్ద ఎత్తున మూగజీవులు అర్తనాదాలు పెట్టాయి. గమనించిన పశువుల యజమానులు, రైతులు వెళ్లి వెంటనే చికిత్స కొరకు పశు వైద్యశాలకు తీసుకుని వెళ్లారు. ఇలా సుమారు 10 పశువులపై గుర్తు తెలియని సైకోలు దాడి చేయడంతో రైతులు గోనెగండ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొంతమంది సైకోలు మూగజీవులపై దాడి చేయడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము పశువులపైన జీవనం సాగించే వాళ్ళమని, పశువులపై దాడి చేయడంతో తీవ్రంగా నష్టపోయామని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అయితే ఇది గ్రామానికి చెందిన వ్యక్తి చేసిన పనినా.. లేక ఏదైనా కక్ష పెట్టుకుని ఇలా చేస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### ఎన్నికల్లో పోటీ నాకు కొత్త కావొచ్చు... పోరాటం మాత్రం కాదు..

## వయనాడ్ ప్రజలకు ప్రియాంక గాంధీ బహిరంగ లేఖ



ఇయ్యాల్టి న్యూస్, కేరళ, అక్టోబర్ 26: వయనాడ్ లోక్ సభ నియోజకవర్గం ప్రజలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ బహిరంగ లేఖ రాశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా "నా ప్రియమైన వయనాడ్ సోదర, సోదరీమణులారా" అంటూ లేఖను పోస్ట్ చేశారు. వయనాడ్ నుంచి ఆమె కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నేను మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేస్తుండవచ్చు... కానీ ప్రజల తరపున పోరాటం చేయడం కొత్త కాదు అని అందులో పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితం తాను, తన సోదరుడు రాహుల్ గాంధీ మండక్కై, చూరాల్‌మల వెళ్లామని గుర్తు చేసుకున్నారు. ప్రకృతి సృష్టించిన బీభత్సాన్ని కళ్లారా చూశానన్నారు. ఆ కష్టాల నుంచి బయటపడి మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయమని పేర్కొన్నారు.

ప్రజాప్రతినిధిగా పోటీ చేయడం నాకు కొత్త కావొచ్చు... కానీ ఎప్పుడూ ప్రజల తరపున గళం వినిపిస్తూనే ఉన్నాను అని వెల్లడించారు. ఈ కొత్త ప్రయాణంలో తనకు వయనాడ్ ప్రజలు మార్గదర్శకంగా నిలుస్తారని భావిస్తున్నానని ప్రియాంక పేర్కొన్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
ఆదివారం 27 అక్టోబరు 2024



చూసి ముర్వాలే

## బిగ్గెస్ట్ రిలీజ్ ఇండియన్ సినిమాగా అల్లు అర్జున్ పుష్ప-2.. సరికొత్త రికార్డ్ ?




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 26:ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్ లో ఒకరైన సుకుమార్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప 2. నేషనల్ క్రష్ రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 5న పాన్ ఇండియా లెవెల్ లో విడుదల చేస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదల చేసిన టీజర్, సాంగ్స్ సోషల్ మీడియాలో దుమ్ములేపుతున్నాయి.అయితే తాజాగా ఈ సినిమాకి సంబంధించిన సెన్సేషనల్ అప్డేట్ రివీల్ చేశారు మేకర్స్. ఏంటంటే.. అల్లు అర్జున్ పుష్ప-2 చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆరు భాషల్లో కలిపి మొత్తం 11,500 స్క్రీన్స్‌ల్లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. ఇండియాలో 6500 స్క్రీన్స్‌ల్లో, ఓవర్సీస్‌లో 5000 స్క్రీన్స్‌ల్లో గ్రాండ్ విడుదలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారట నిర్మాతలు. పుష్ప బిగ్గెస్ట్ రిలీజ్ ఇండియన్ సినిమా అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు ఏ ఇండియన్ సినిమా కూడా ఇలాంటి ఘనత సాధించలేదని తెలుపుతున్నారు.ఇక ఇటీవల పుష్ప 2 ప్రెస్ మీట్ కూడా నిర్వహించారు. ఇందులో ఈ సినిమాకి సంబంధించిన చాల విషయాలను తెలిపారు. పుష్ప 3 పై కూడా అప్డేట్ ఇచ్చేసారు. పుష్ప 2 పార్ట్ వన్ కంటే పెద్ద హిట్ అవుతుందని అన్నారు. అయితే మొత్తానికి ఈ ప్రెస్ మీట్ తో పుష్ప 2 పై అంచనాలు మరింత పెంచేశారు మేకర్స్.

## ఏం అందం రా నాయినా ..!
## స్టార్ నటి కూతురు హీరోయిన్ కాబోతోందిక..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 26: వారెవ్వా..! ఏమి అందం.. ఈ పిల్ల ఫొటోస్ చూసి పబ్లిక్ చేస్తున్న కామెంట్స్ ఇవి. సురేఖావాణి డాటర్ సుప్రిత సినిమాల్లోకి రాకముందే సూపర్ క్రేజ్ అందుకుంది. ఎప్పటికప్పుడు కుర్రకారులో హీటు పెంచే ఫొటోస్ షేర్ చేస్తూ భారీ పాపులారిటీ కూడగట్టుకుంది.





## బాబోయ్.. బికినీలో రెచ్చిపోయిన తెలుగు హీరోయిన్ తేజస్వి మడివాడ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 26: తెలుగు నటి తేజస్వి మడివాడ ఇటీవల అర్థమయ్యిందా అరుణ్ కుమార్ సిరీస్ కోసం బికినీలో ఓ సీన్ చేసింది. దీంతో బికినీలో స్పెషల్ ఫోటోషూట్ చేయించి హాట్ ఫొటోలు సోషల్ మీడియాలో ఇలా పోస్ట్ చేసింది.

## గ్లామర్ డోస్ పెంచేసిన ...
## పొలిమేర హీరోయిన్ కామాక్షి...

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 26:నటనపై ఆసక్తితో మోడలింగ్ వైపు అడుగులు వేసింది కామాక్షి భాస్కర్ల. చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేసి అపోలో ఆసుపత్రిలో డాక్టర్ గా వైద్య సేవలు అందించిన ఆ అమ్మాయి.. ఇప్పుడు వెండితెరపై అందం, అభినయంతో అలరిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి.





## శ్రియ బ్యాక్ ఫోటోలు చూస్తే.. ఆహా అనాల్సిందే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 26: టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రియ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన ఎక్సపోజింగ్ ఫోటోలు పెడుతూ రచ్చ రచ్చ చేస్తుంటుంది..

## రెండో పెళ్లి గురించి
## సమంత షాకింగ్ కామెంట్స్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 26:స్టార్ హీరోయిన్ సమంత.. నాగ చైతన్యతో విడాకుల తర్వాత ఒంటరిగానే ఉంటున్న విషయం తెలిసిందే. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట మనస్పర్థల కారణంగా విడిపోయారు. ఆ తర్వాత ఇద్దరూ వారి వృత్తిలో బిజీ అయిపోయారు. అయితే, విడాకుల తర్వాత సమంత మయోసైటీస్ అనే వ్యాధి బారిన పడడంతో కొంతకాలం సినిమాలకు దూరమైంది.ఈ క్రమంలో ఇటీవల చైతూ రెండో పెళ్లికి రెడీ అయ్యారు. శోభిత ధూళిపాళతో త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నారు. ఇక ప్రస్తుతం సమంత మళ్లీ నటనలో బిజీ అయ్యారు. ఆమె నటించిన వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' త్వరలోనే విడుదల కానుంది. దాంతో ఆమె వరుసగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తాజాగా సమంత ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె తన రెండో పెళ్లిపై షాకింగ్ కామెంట్స్ చేశారు. "నేను ప్రేమించి, ఇష్టపడి పెళ్లి చేసుకున్నాను. కానీ, ఇప్పుడు విడిపోయాం. అందుకే జీవితంలో రెండో పెళ్లి గురించి ఆలోచించడం లేదు. నాకు మరో వ్యక్తి అవసరం లేదు. ప్రస్తుతం హ్యాపీగానే ఉన్నా" అని ఆమె చెప్పుకొచ్చారు. దీంతో సమంత కామెంట్స్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. కాగా, నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో 'సిటాడెల్' వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. దీనికి 'ఫ్యామిలీ మ్యాన్-2' ఫేమ్ రాజ్ అండ్ డీకే ద్వయం దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సిరీస్‌పై అంచనాలను పెంచేసింది.



PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.